నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

శనివారం 14 అక్టోబర్ 2023 SATURDAY, OCTOBER 14, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 12




భువనగిరి జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో సీఎం కేసీఆర్ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

## కొత్త కలెక్టర్ హనుమంతు కొండిబా

### బదిలీపై రాక.. బాధ్యతల స్వీకరణ

జిల్లా కలెక్టర్‌గా జెండగే హనుమంతు కొండిబా నియమితులయ్యారు. ఎన్నికల కమిషన్ చేపట్టిన బదిలీల్లో భాగంగా శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు, కలెక్టరేట్ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. 2016 బ్యాచ్‌కు చెందిన హనుమంతు కొండిబా ప్రస్తుతం రాష్ట్ర వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తూ బదిలీపై వచ్చారు.

– భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 13

2



బాధ్యతలు స్వీకరిస్తున్న కలెక్టర్ జెండగే హనుమంతు కొండిబా

# టాప్ గేర్‌లో కారు

**భువనగిరి నుంచి సీఎం కేసీఆర్ సమరశంఖం**

**ఈ నెల 16న అక్కడే బహిరంగసభ**

**26న మునుగోడులో, 29న కోదాడ, తుంగతుర్తి, ఆలేరులో..**

**31న హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండలో..**

**ఇప్పటికే 5 నియోజకవర్గాలకు ఎన్నికల ఇన్‌చార్జిల నియామకం**

**హోరెత్తనున్న ప్రచారం.. ప్రతి ఇంటినీ టచ్ చేసేలా ప్రణాళికలు**

**15న బీఆర్ఎస్ అభ్యర్థులకు బీ-ఫారాలు**




మధ్య పేజీల్లో..

ఎన్నికల షెడ్యూల్ వెలువడినా విపక్ష పార్టీలు అభ్యర్థులను తేల్చుకోలేకపోతుంటే భారత రాష్ట్ర సమితి టాప్ గేర్‌లో దూసుకుపోతున్నది. ప్రత్యర్థుల అంచనాలకు అందకుండా పార్టీ అధినేత కేసీఆర్ పక్కా ప్రణాళికతో తనదైన శైలితో బీఆర్ఎస్‌ను ఎన్నికల కదనరంగంలో నడిపిస్తున్నారు. ఆగస్టు 21న ఉమ్మడి జిల్లాలోని సిట్టింగ్ ఎమ్మెల్యేలనే మరోసారి అభ్యర్థులుగా ప్రకటించి సమరానికి సై అన్నారు. ఇక పార్టీ అభ్యర్థులందరికీ ఆదివారం స్వయంగా సీఎం కేసీఆర్ బీ-ఫారాలు అందించనున్నారు. ఆ మర్నాడే తెలంగాణ ఉద్యమ గడ్డ భువనగిరి నుంచి సమరశంఖారాన్ని పూరించనున్నారు. తర్వాత ఈ నెలాఖరుకే మరో ఏడు నియోజకవర్గాల్లో సభలకు షెడ్యూల్ ప్రకటించారు. మరోవైపు పార్టీలో సమన్వయం కోసం ఐదు నియోజకవర్గాలకు ఎన్నికల ఇన్‌చార్జిలను సైతం ప్రకటించారు. ఇప్పటికే అభ్యర్థులంతా విస్తృతంగా ప్రజలతో మమేకం కాగా ఇక నుంచి నియోజకవర్గంలోని ప్రతి ఇంటినీ తట్టేలా, ప్రతి ఓటరును కలిసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. గ్రామగ్రామాన ప్రచారాన్ని హోరెత్తించడమే తరువాయి కానున్నది.

*– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్13 (నమస్తే తెలంగాణ)*

# పూల పండుగొచ్చె..



**నేడు ఎంగిలిపూల బతుకమ్మ**

**తొమ్మిది రోజులు ఊరూవాడ సంబురాలు**

**ముందస్తుగా పలు విద్యాసంస్థల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు**



భువనగిరిలోని జాగృతి డిగ్రీ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడబిడ్డలు ఆటపాటలతో సంబురంగా చేసుకునే వేడుక. నేటి నుంచి తొమ్మిది రోజులపాటు వేడుకలు కనుల పండువగా సాగనున్నాయి. వాడవాడలా బతుకమ్మ పాటలు మార్మోగనున్నాయి. శనివారం ఎంగిలిపూల బతుకమ్మకు మహిళలు సిద్ధమయ్యారు. మార్కెట్లలో పూల అమ్మకాలు ప్రారంభమయ్యాయి. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఈ సారి అధికారికంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించడం లేదు. శుక్రవారం పలు విద్యా సంస్థల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఆటపాటలతో విద్యార్థినులు ఉత్సాహంగా గడిపారు.

*– చౌటుప్పల్/భువనగిరి సిటీ/రామన్నపేట, అక్టోబర్ 13*

మధ్య పేజీల్లో..

**ఎన్నికల విజయంలో**

## కార్యకర్తల పాత్ర కీలకం

**ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాలి**

**సమష్టిగా పనిచేసి ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాలి**

**ఎంపీ బడుగుల, ఎమ్మెల్యే చిరుమర్తి**

**చిట్యాలలో బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం**

IV

## అట్టహాసంగా గురుకుల స్పోర్ట్స్ మీట్

8లో..

**భువనగిరిలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల పోటీలు ప్రారంభం**

భువనగిరి పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో శుక్రవారం 9వ రాష్ట్రస్థాయి జోనల్ స్పోర్ట్స్ మీట్ అట్టహాసంగా ప్రారంభమైంది. యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, నల్లగొండ, జనగాం జిల్లాలకు చెందిన 13 గురుకుల పాఠశాలల క్రీడాకారులు 1,105 మంది హాజరయ్యారు. వాలీబాల్, కబడ్డీ, లాంగ్‌జంప్, హై జంప్, షార్ట్‌పుట్, అథ్లెటిక్స్, రన్నింగ్, ఖో ఖో పోటీలు జరుగనుండగా తొలిరోజు డీసీపీ రాజేశ్‌చంద్ర, జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, గురుకుల విద్యాలయాల అధికారి రజిని ప్రారంభించారు. ఈ నెల 16 వరకు పోటీలు కొనసాగనుండగా విజేతలను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయనున్నారు.

*– భువనగిరి అర్బన్, అక్టోబర్ 13*



క్రీడా జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభిస్తున్న డీసీపీ రాజేశ్‌చంద్ర, జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి తదితరులు